# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.11.11.2025.**

**పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృతంగా వాహన మరియు లాడ్జ్ ల తనిఖీలు**.

ఈ రోజు ఢిల్లీ లో జరిగిన దాడుల నేపథ్యంలో అప్రమత్తమై ఎక్కడా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తల నేపధ్యంలో పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.యస్ గారి ఆదేశాలు మేరకు డి.సి.పి.గార్ల పర్యవేక్షణలో ఏ.సి.పి.లు.ఇతర పోలీస్ అధికారుల మరియు సిబ్బంది తో కలిసి పోలీస్ కమీషనరేట్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుంది.

అదేవిధంగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ పరిదిలోని అన్నీ పోలీసు స్టేషన్ల పరిదిలోని అన్నీ లాడ్జిలను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. పోలీసు అదికారులు లాడ్జీలలోని ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జీలలో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వివరాలపై ఆరా తీయడం జరిగింది. అదేవిధంగా లాడ్జీలలో ని రిజిస్టర్ ను పరిశీలించారు. లాడ్జీల నిర్వాహకులు అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సి.సి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు

* * *